# 2018-19 PRESS NOTES

## డీఎన్నార్ మహిళా కళాశాలలో వనం-మనం




డీఎన్నార్ మహిళా కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ట్రాఫిక్ ఏఎస్సై జాషువారాజు



ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఐ శ్రీనివాసు, సిబ్బంది

పాలకొల్లు టౌన్: నిత్యజీవితంలో మానవాళికి మొక్కలు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత విద్యార్థులు చేపట్టాలని పట్టణ ట్రాఫిక్ ఏఎస్సై జి.జాషువా రాజు అన్నారు.

శనివారం డీఎన్నార్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల క్రీడా మైదానంలో మొక్కలు నాటారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ లక్ష్మి, అధ్యాపకులు కేఎస్‌వీ రంగారావు, ఎస్వీ చందు, కె.ప్రమీలారాణి, పి.శైలజ, హోంగార్డు సీసీ ఎంఎస్ఎన్‌వీ సత్యనారాయణ, బాబూరావు, డి.పెద్దిరాజు, వి.సర్వేశ్వరరావు, వై.ప్రభాకరరావు, కె.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎక్సైజ్ సర్కిల్ ఆధ్వర్యంలో..**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పాలకొల్లు సర్కిల్ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కిల్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. మొక్కలు నాటారు. ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత పరిశ్రమలవైపు మొగ్గుచూపాలి

### ఏపీఎస్ఎస్‌డీసీ కృష్ణారెడ్డి

**గోపాలపురం:** నేటి యువత పరిశ్రమల వైపు మొగ్గుచూపాలని అందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్టు ఏపీ స్వయం ఉపాధి జిల్లా కోఆర్డినేటర్ ఏ. కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో స్వయం ఉపాధి అవకాశాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధి ప్రాముఖ్యతను యువత తెలుసుకోవాలన్నారు. పరిశ్రమల నిర్వహణ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చి, మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో కె. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యువతరం ఖాళీగా ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని ఆర్థికంగా ముందుకు సాగాలన్నారు. అందుకు యువతకు ప్రభుత్వం సబ్సిడీపై అందించే పథకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 80 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 27 November 2018
epaper.sakshi.com/c/34352057

గురువారం 6 డిసెంబరు 2018

## 10 నుంచి జీవనైపుణ్యాలపై శిక్షణ

**యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి యువనేస్తం లబ్ధిదారులకు స్థానిక దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 10 నుంచి జీవనైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి.వి.ఎస్. లక్ష్మి బుధవారం తెలిపారు. శిక్షణలో ముఖాముఖి, సమాచార నైపుణ్యాలు, మెయిల్స్ పంపించడం, మూర్తిమత్వ వికాసం, సామాజిక బాధ్యత, ఉద్యోగ ఆవకాశాలపై దరఖాస్తు చేసుకొనే విధానం తదితర అంశాలపై తరగతులు ఉంటాయని వివరించారు. ఆసక్తి గల వారు yuvanestham.ap.gov.in ద్వారా ఆధార్ నెంబరుతో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## DENTAL CHECK-UP



అనేక సహాయ సంచాలకులు



దంతపరీక్షలు చేస్తున్న వైద్యురాలు

## దంతక్షయ సమస్యలు లేకుండా చూసుకోవాలి

యడ్లబజారు (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: దంతక్షయ సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ప్రిన్సిపల్ సీహెచ్.నాగమణి అన్నారు. పాలకొల్లు జేసీఎల్ ఆధ్వర్యంలో స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతల పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకొంటున్న కారణంగా యువతలో దంత సమస్యలు పెరుగుతున్నాయన్నారు. దంత సంరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్య సలహాలు తీసుకుంటూ వృద్ధాప్యం వరకు సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జేసీఎల్ అధ్యక్షుడు ఎస్.శోభిత్, జోన్ కోఆర్డినేటర్ రేపాక మీనా, వైద్యురాలు కావలి మౌని, డీవీఎస్ లక్ష్మి, అమిత, శిరీష, పాల్గొన్నారు.

